


ఆర్చరీ అభివృద్ధి కమిటీలో
పుట్టా శంకరయ్య
- ఆర్చరీ అసోసియేషన్ ఉత్తర్వులు
- రాష్ట్రం నుంచి ఒక్కరికే దక్కిన అవకాశం

6

ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY
ఖమ్మం
KHAMMAM
మంగళవారం, 15 ఏప్రిల్ 2025



కొనుగోళ్లలో జాప్యం అన్నదాతకు శాపం

- ఆకాల వర్షాలు, ఈదురు గాలుల బీభత్సం
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- లారీలు లేక మిల్లులకు తరలని పంట
- 20 రోజులుగా కేంద్రాల్లోనే రైతుల పడిగాపులు
- అధికారుల పర్యవేక్షణ కరువు
- కల్లూరు మండలంలో తీవ్రంగా నష్టపోతున్న రైతులు

కల్లూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఆకాల వర్షాలు, ఈదురు గాలి బీభత్సంతో కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ధాన్యం రైతులు తీవ్రంగా నష్టపోయారు. పలు గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కేంద్రాల్లో ధాన్యం తడిచిపోయింది. ఎఫ్‌సీఐ నిబంధనల ప్రకారం తేమ శాతాన్ని తగ్గించేందుకు ధాన్యాన్ని ఆరబోయడంతో కొనుగోళ్లలో తీవ్రమైన జాప్యం జరుగుతోంది. ఈ సమయంలో ప్రకృతి వైపరిత్యాలతో కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం వరదనీటికి కొట్టుకుపోతోంది. కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం తరుపున పర్యవేక్షణ కరువైనందున వరి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కల్లూరు మండలంలోని పుల్లయ్యబంజర ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం జిల్లాలోనే పెద్దది. కానీ దీన్ని ప్రారంభించి పక్షం రోజులు గడుస్తున్నా ఇంత వరకు రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా చేయడం లేదు. ఈ కేంద్రంలోనే ఒక లక్షన్నర బస్తాల ధాన్యం అమ్మకానికి సిద్ధంగా ఉంది. ఈ నెలలోనే వరసగా మూడుసార్లు ఆకాల వర్షాలు, ఈదురు గాలులతో ధాన్యం రైతులు పలు విధాలుగా నష్టపోవాల్సి వచ్చింది. ఇలా ప్రభుత్వ కేంద్రాలకు చేరిన ధాన్యం కొనుగోలులో జాప్యంతో రైతులు ప్రకృతి వైపరిత్యాల భారీన పడి నష్టపోతుండడంతో అందుకు బాధ్యులు ఎవరని పలువురు ప్రశ్నిస్తున్నారు. నిబంధనల ప్రకారం ధాన్యం కాటాలు వేయకుండా రైస్ మిల్లుల యాజమానులు కేంద్రాల్లోకి ప్రవేశించి ధాన్యాన్ని పరిశీలించి పలు కొర్రీలు పెట్టి కొనుగోళ్లకు నిరాకరించటంతో పలువురు రైతులు కంటతడి పెడుతున్నారు. మరోవైపు ధాన్యం బస్తాలు మిలుల్లకు తరలించేందుకు సకాలంలో లారీలు కేటాయించకపోవటం, గన్నీ సంచుల, ముఠాల కొరత, అధికారుల పర్యవేక్షణ లోపించటం కారణంగా పలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగటం లేదు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తున్నారే తప్ప కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంపై చర్యలు తీసుకోలేక పోతున్నారని రైతులు ప్రశ్నిస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి యాసంగి సీజన్‌లో దిగుబడి అయిన ధాన్యం కొనుగోళ్లు సత్వరం పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు.

20రోజులుగా పడిగాపులు



బొడ్డు రామయ్య, చంద్రకళ, కల్లూరు

పుల్యయ్య బంజర ఐకేసి ధాన్యం కేంద్రానికి 20 రోజుల క్రితం ధాన్యం తీసుకొచ్చాం. కానీ నేటికీ కొనుగోలు చేయలేదు. ఆకాల వర్షాలు, ఈదురు గాలులు వెంటాడుతున్నాయి. తాము 20ఎకరాలు కౌలుకు తీసుకొని రూ.6లక్షలు పెట్టుబడి పెట్టాం. ధాన్యం ఆరబెట్టి నిర్దేశిత తేమశాతం వచ్చినా కొనుగోళ్లలో జాప్యం జరుగుతోంది. మిల్లర్లు కేంద్రానికి వచ్చి ధాన్యాన్ని పరిశీలించి పనికిరావని చెబుతున్నారు. మాకు ఏం చేయాలో దిక్కుతోచడం లేదు.

పెట్టుబడులు కూడా రావడం లేదు



చిరసాని రాణి, కిష్టయ్యబంజర

కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదు. కౌలు వ్యవసాయంతో ధాన్యం పండించాం. కానీ ఐకేపీ కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదు. మాలాగే ఎంతోమంది కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి ధాన్యం కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి.

‘అకాల’ కష్టాలు

- గాలివానలతో తీవ్రంగా దెబ్బతిన్న పంటలు
- పలుచోట్ల కల్లాల్లో ఆరబోసిన ధాన్యం నీటిపాలు
- తోటల్లో నేలరాలిన మామిడి కాయలు
- నష్టం అంచనాల్లో ఇరు జిల్లాల అధికారులు

ఖమ్మం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతిప్రతినిధి): ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు చేతి కొచ్చే సమయంలో అకాల వర్షాలతో రైతులు తీవ్ర నష్టాల భారిన పడుతు న్నారు. వేసవి సీజన్‌లో గాలి దుమారాలు, వడగండ్ల వానలు, ప్రకృతికన్నెర్ర చేయడంతో చేతికి రావాల్సిన పంట చేలోనే దెబ్బ తింటోంది. కల్లాల్లో ఆరబోసిన పంట సైతం నీటిపాలవుతోంది. అకాల వర్షాలతో వరి, మొక్కజొన్న, మామిడి, మిర్చి రైతులు తీవ్ర నష్టాలను చవి చూస్తున్నారు. జిల్లాలో ఆదివారం రాత్రి అత్యధి కంగా కల్లూరులో 4.0సెం.మీ, చింతకాని 3.8సెం.మీ, పెనుబల్లి 2.2సెం.మీ, వైరా 1.8సెం.మీ, సత్తుల్లి 1.6సెం.మీ వర్షపాతం నమోదయింది. మిగిలినచోట్ల కూడా చెదురుమదురు తీవ్ర గాలిదు మారంతో జల్లులు కురిశాయి.

నష్టపోయిన రైతులు... జిల్లాలో ఆదివారం రాత్రి కురిసిన వర్షం, గాలి దుమారంతో రైతులకు తీవ్ర నష్టం జరిగింది. కోత దశలో ఉన్న వరిపొలాలు కొన్నిపడిపోగా కొనుగోలు కేంద్రాలు, కల్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిచిపోయింది. తడిచిన ధాన్యాన్ని సోమవారం పౌరసరఫరాలశాఖ అధికారులు పరిశీలించారు. తల్లాడ మండలం గొల్లగూడెం, కృష్ణాపురం, మల్సూర్‌తండా, రంగంబంజర, కల్లూరు మండలం చిన్నకోరుకొండి, లక్ష్మీపురం, పుల్లయ్యబంజర కొనుగోలు కేంద్రాలను అధికారులు సందర్శించారు. తడిచిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించారు. సత్తుపల్లి నియోజవర్గంలోని తల్లాడ, పెనుబల్లి, కల్లూరు, వేంసూరు, తదితర మండలాల్లో గాలివానకు మామిడి కాయలు నేల రాలాయి. అలాగే ఏన్కూరు, కొణిజర్ల, వైరా, చింతకాని, ముదిగొండ తదితర మండలాల్లో కల్లాల్లోని మిర్చి, మొక్కజొన్న తడిచాయి. వరి కూడా కొంత నేలవాలింది. కొన్నిచోట్ల రైతులు ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకున్నారు. తడిచిన ధాన్యాన్ని సోమవారం ఎండకు ఆరబెట్టడతో కొంత నష్టం తప్పింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భద్రాచలం, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో భారీవర్షంతో పలు చోట్ల రైతులు మిర్చి తదితర పంటలు నష్టపోయారు. కల్లాల్లోని మిర్చి, మొక్కజొన్న తడిచింది. జరిగిన నష్టంపై అధికారులు ఇరు జిల్లాల్లో అంచనా వేస్తున్నారు. వ్యవసాయ సీజన్ పూర్తవుతున్న తరుణంలో ప్రతిఏటా అకాలవర్షాలు రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. ప్రస్తుతం ధాన్య కొనుగోళ్లు, మిర్చికోతలు చివరిదశలో ఉన్నాయి. ప్రతి సీజన్‌లోనూ అకాలవర్షాలతో రైతులు నష్టపోతున్నారు. రైతులు నష్టపోకుండా మార్కెటింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.





పంచాయతీ సెక్రటరీల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు ఫజల్, రామారావు

పంచాయతీ సెక్రటరీల జిల్లా ఫోరం ఎన్నిక

ఖమ్మం కలెక్టరేట్, ఏప్రిల్ 14: ఖమ్మం జిల్లా తెలంగాణ పంచాయతీ సెక్రెటరీల ఫోరం నూతన అధ్యక్షుడిగా ఎండీ ఫజల్ ఎన్నికయ్యారు. టీఎన్జీవో కార్యాలయంలో సోమవారం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలకు అధికారిగా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్ వ్యవహరించారు. ఒకే నామినేషన్ దాఖలవడంతో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తాళ్లూరి శ్రీకాంత్ ప్రకటించారు. పంచాయతీ సెక్రటరీల కమిటీ ఫోరం అధ్యక్షుడిగా ఎండీ ఫజల్, కార్యదర్శిగా ఎం.రామారావు, అసోసియేట్ అధ్యక్షుడిగా బి.సైదులు, కోశాధికారిగా ఎస్.వినోద్‌కుమార్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ అభినందించారు. కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బలరాం, ప్రధాన కార్యదర్శి పి.వెంకటరమణ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నవభారతానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్

- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఈర్లపూడిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

రఘునాథపాలెం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): సర్వ మానవాళి సమానత్వానికి ముందు చూపుతో ఆలోచించి నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు, కారణజన్ముడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో సోమవారం బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖమంత్రిగా ఆ మహానుభావుడు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. అన్ని వర్గాల సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడిగా అంబేద్కర్‌ను గుర్తించాలన్నారు. స్వంతంత్ర భారతానికి తొలి న్యాయ మంత్రిగా తన పదవీ కాలంలో సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించటానికి అనేక చట్టాలు, సంస్కరణలను రూపొందించటంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. దేశంలోని అణగారిన వర్గాల ప్రజలకు విద్య ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించటం, వారి ఆర్థిక స్థితిని పెంచడటంతో పాటు దేశంలో కుల వవ్యవస్థను నిర్మూలించడానికి "విద్య-ఉద్యమ్యం- సంఘటితం" అనే నినాదంతో ఆయన సమాజాజిక ఉద్యమాన్ని నడిపించారని మంత్రి తుమ్మల వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అట్టడుగు వర్గాలకు అవకాశాలు కల్పించేందుకు అంబేద్కర్ పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అందిస్తున్నట్లు మంత్రి తుమ్మల వివరించారు. ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రపంచానికే ఆదర్శమని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఖమ్మం పోలీసు కమిషనర్ సునీల్‌దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ ఛైర్మన్ యర్రగర్ల హనుమంతరావు, ఖమ్మం ఏఎంసీ మాజీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



అధ్వానంగా ఉన్న వైరా రిజర్వాయర్ కాలువ

మిగిలింది రెండు నెలలే..

- రూ.42.10కోట్ల ఆధునీకరణ పనులు ప్రారంభించేదెన్నడో ?
- గత ఏడాది శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

6



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ

బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

- స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన మహనీయుడు
- నివాళులర్పించిన అదనపు కలెక్టర్లు డా.శ్రీజ, శ్రీనివాసరెడ్డి

6

భూ భారతి వచ్చేసింది !

- ధరణి స్థానంలో నూతనపోర్టల్
- ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- జూన్ 2 నుంచి పూర్తిస్థాయిలో అందుబాటులోకి
- భూసమస్యల పరిష్కారానికి జిల్లా రైతుల ఎదురుచూపు



ఖమ్మం కలెక్టరేట్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ధరణిస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ‘భూ భారతి’ పోర్టల్‌తో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా చూస్తున్న భూసమస్యల పరిష్కారానికి వేదిక దొరకనుంది. రైతులు, ప్రజలకు సులభంగా, వేగంగా సేవలందించాలన్న లక్ష్యంతో ‘భూభారతి’ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. జిల్లాలో వ్యవసాయభూముల రికార్డుల్లో నెలకొన్న గందరగోళం, పాసుపుస్తకాల జారీలో జాప్యం కారణంగా ఎంతోమంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ధరణిలోని 38 మాడ్యూళ్లను భూభారతిలో ఆరు మాడ్యూళ్లకు మార్చి మరింత సులువు చేశారు. దాంతో జిల్లాలో పేరుకుపోయిన భూసమస్యలన్నింటికీ మోక్షం కలగనుంది. ఏళ్లతరబడి భూహక్కులు, పేర్ల తప్పులు సాదాబైనామాల క్రమబద్ధీకరణ కోసం నిరీక్షిస్తున్న రైతులకు భూభారతి ద్వారా ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్ర

(మిగతా 6వ పేజీలో)



నిత్యకల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

ముత్తంగి అలంకారంలో రామయ్య

భద్రాచలం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారు సోమవారం భక్తులకు ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ సమయంలో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. స్వామి వారికి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గిరిజన మ్యూజియాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

» ఐటీడీఏ పీవో బి.రాహుల్



మ్యూజియాన్ని పరిశీలిస్తున్న పీవో

భద్రాచలం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న గిరిజన మ్యూజియంను సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉన్నందున ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మ్యూజియంలోని చిత్రాలను పీవో పరిశీలించారు. అకాల వర్షాలు పడుతున్నందున సందర్శకులు ఇబ్బందులు పడకుండా గిరిజన సంస్కృతికి సంబంధించిన అన్ని కళాఖండాలు చూసే విధంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. విద్యుత్తు లైట్లు సందర్శకులు ముట్టుకోకుండా చూడాలని, టికెట్ కౌంటర్‌లు మగ వారికి, ఆడ వారికి వేరుగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజు, డీఈ హరీష్, డీఎస్‌వో ప్రభాకర్‌రావు, మ్యూజియం ఇన్‌చార్జి వీరస్వామి పాల్గొన్నారు.

విప్లవశక్తిగా నిలిచిన యోధుడు జార్జిరెడ్డి

» పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్

ఖమ్మం సంక్షేమ విభాగం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ప్రజల మధ్యలో విప్లవశక్తిగా జార్జిరెడ్డి ఎప్పటికి నిలిచిపోతారని, మతోన్మాదశక్తులకు వ్యతిరేకంగా పోరాడటమే నిజమైన నివాళులు అని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరి వెంకటేష్ పేర్కొన్నారు. జార్జిరెడ్డి 53వ వర్ధంతి సభను ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ప్రజల్లో పెరుగుతున్న చైతన్యాన్ని తట్టుకోలేక మతోన్మాదశక్తులు 1972 ఏప్రిల్ 14న కిరాతకంగా హత్య చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, పృథ్వి, కార్తీక్, చంద్రశేఖర్, నాసిర్, ప్రణవ్ పాల్గొన్నారు.



అధ్వానంగా ఉన్న ఎడమకాల్వ పరిధిలోని గరికపాడు కెనాల్

మిగిలింది రెండు నెలలే..

» రూ.42.10కోట్ల ఆధునీకరణ పనులు ప్రారంభించేదెన్నడో ?

» కాల్వల బాగు కోసం ఆయకట్టులో సాగుకు సెలవు

వైరా, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): రూ.42.10కోట్ల నిధులతో వైరా రిజర్వాయర్ కుడి, ఎడమకాల్వల ఆధునీకరణ పనులు చేసేందుకు కేవలం రెండునెలల వ్యవధి మాత్రమే ఉంది. ఖరీఫ్ వ్యవసాయ సీజన్ మొదలు కాకముందే ఈ పనులు ప్రారంభించి పూర్తి చేయాల్సి ఉంది. ఇప్పటికే ఏప్రిల్ రెండోవారం నడుస్తోంది. మరి పనులు ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. ఈ పనులు మొదలు పెట్టేదెన్నడో..? పూర్తిచేసేదెన్నడో..? తెలియక రైతులు గందరగోళంలో ఉన్నారు. తమ కాల్వల బాగు కోసం ఈ రెండు కాల్వల పరిధిలోని చివరి ఆయకట్టు రైతులు రబీ సాగుకు సెలవిచ్చారు. అయినప్పటికీ పనులు ప్రారంభించే విషయంలో ఇంకా మీనమేషాలు లెక్కిస్తుండటంతో రైతులు అసంతృప్తితో ఉన్నారు.

డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపన

రూ.42.10కోట్ల నిధులను మంజూరు చేయించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గత ఏడాది ఆగస్టు 9వతేదీన ఈ పనులకు శంకుస్థాపన చేశారు. ఆతర్వాత అన్ని తగ్గింపులు పోను రూ.33కోట్లకు టెండర్లు పిలిచి కాంట్రాక్టర్‌తో ఒప్పందాన్ని కూడా నీటిపారుదల, అయకట్టు అభివృద్ధిశాఖ ఖరారు చేసింది. ఇది జరిగి కొన్నినెలలు గడుస్తున్నప్పటికీ ఇంకా పనులు మాత్రం ప్రారంభం కాలేదు. 2007లో ఎమ్మెల్సీగా ఉన్న భట్టి విక్రమార్క చొరవతో నాటి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కోనేరు రంగారావు ఈ కాల్వల అభివృద్ధి పనులకు రూ.50కోట్లు మంజూరు చేయించారు. అయితే ఆపనులు పూర్తయ్యే నాటికి ఆపనుల విలువ రూ.65కోట్లకు చేరుకుంది. నాడు కుడికాల్వ గైడ్‌వాల్స్‌ను 7.8కిలోమీటర్ల వరకు, ఎడమకాల్వలో గైడ్‌వాల్స్‌ను 9.5కిలోమీటర్ల వరకు నిర్మించారు. అలాగే అక్విడెక్టులు, రిజర్వాయర్ ఐదో అలుగును నిర్మించారు. ఆరుకిలోమీటర్లు మెటల్ రోడ్డు వేశారు. అయితే ఆనిధులు అప్పట్లో సరిపోకపోవడంతో ఆతర్వాత ఆధునీకరణ పనులు ముందుకు సాగలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల కాలంలో ఈ కాల్వల అభివృద్ధికి ఎలాంటి నిధులు రాలేదు. వరుసగా ఐదారు బడ్జెట్లో నిధులు కేటాయించినప్పటికీ ఒక్క పైసా కూడా విడుదల చేయలేదు. ఒక్క పని కూడా జరగలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే భట్టి విక్రమార్క చొరవ తీసుకొని ఈ నిధులు మంజూరు చేయించారు.

చేయాల్సిన ఆధునీకరణ పనులు...

వైరా కుడికాల్వలో 7.8కిలోమీటర్ల వరకు ఇప్పటికే గైడ్ వాల్స్ నిర్మించి ఉన్నందున మిగిలిన కాల్వను ఆధునీకరించాల్సి ఉంది. ఈ కాల్వ పరిధిలో 29డిస్ట్రిబ్యూటరీలు ఉన్నాయి. అయితే 7.8కిలోమీటర్ నుంచి 20వ కిలోమీటర్ వరకు ఆధునీకరణ పనులు చేసేందుకు టెండర్లు పిలిచి కాంట్రాక్టర్‌తో ఒప్పందాలు చేసుకున్నారు. 6.1కిలోమీటర్ల దూరం గైడ్‌వాల్స్ మరో 6.1కిలోమీటర్ల దూరం లైనింగ్‌ను నిర్మించాల్సి ఉంది. ఇంకా ఈ కాల్వలో నాలుగు కిలోమీటర్ల దూరం ఆధునీకరణ పనులు చేయాల్సి ఉంటుంది. ఈ ఏడాది కాల్వల పనుల దృష్ట్యా 8వ నెంబర్ డిస్ట్రిబ్యూటరీ వరకే రబీలో పంటలు వేశారు. మిగిలిన రైతులు ఎలాంటి పంటలు వేయకుండా పనులు చేసేందుకు సాగుకు సెలవిచ్చారు. ఇకపోతే ఎడమకాల్వలో ఇప్పటికే 9.5కిలోమీటర్లు గైడ్‌వాల్స్ నిర్మించి ఉన్నందున గరికపాడు వైపు వెళ్లే కాల్వలో 3.5కిలోమీటర్లు ఆధునీకరణ పనులు చేయాల్సి ఉంది. వీటిలో 1.75కిలోమీటర్ల దూరం గైడ్‌వాల్స్, 1.75కిలోమీటర్ల దూరం లైనింగ్ వాల్స్ నిర్మించాల్సి ఉంది. ఇకపోతే ఎడమకాల్వ పరిధిలోనే ఉన్న లింగన్నపాలెం బ్రాంచ్ కెనాల్‌లో ఒక కిలోమీటర్ దూరం గైడ్‌వాల్స్, ఒక కిలోమీటర్ దూరం లైనింగ్ వాల్స్ నిర్మించేందుకు కాంట్రాక్టర్ ఒప్పందం ఖరారు చేసుకున్నారు. ఇంకా ఎడమకాల్వ పరిధిలో గరికపాడు వైపు రెండు కిలోమీటర్లు, లింగన్నపాలెం వైపు 1.5కిలోమీటర్లు కాల్వల ఆధునీకరణకు నిధులు అవసరం ఉంది. అయితే మొత్తంగా కుడి, ఎడమకాల్వల్లో రూ.26కోట్లతో గైడ్ వాల్స్, రూ.7కోట్లతో లైనింగ్‌వాల్స్ నిర్మించాల్సి ఉంది. ఈ కాల్వల ఆధునీకరణ దృష్ట్యా ఎడమకాల్వ పరిధిలో 12వ డిస్ట్రిబ్యూటరీ వరకు మాత్రమే రైతులు ఖరీఫ్ సాగుచేశారు. కాల్వ చివరి రైతులు క్రాప్ హాలిడే ప్రకటించారు. రైతులు తమ కాల్వల ఆధునీకరణ కోసం ఎదురుచూస్తున్నప్పటికీ పనులు ఇంకా మొదలు కావడం లేదు. జూన్ నుంచి ఖరీఫ్ వ్యవసాయ సీజన్ మొదలు కానుండటంతో ఈ పనులు చేసేందుకు రెండునెలల వ్యవధి కూడా లేనందున ఎప్పుడు ప్రారంభిస్తారో, ఎప్పుడు పూర్తిచేస్తారో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఈ పనులను వెంటనే ప్రారంభించి యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని వారు కోరుతున్నారు.

త్వరలోనే పనులు ప్రారంభిస్తాం

పి.శ్రీనివాస్, నీటిపారుదలశాఖ వైరా డీఈఈ



వైరా కుడి, ఎడమకాల్వల ఆధునీకరణ పనులకు సంబంధించి ఇప్పటికే టెండర్లు, ఒప్పందాల ఖరారు ప్రక్రియ పూర్తయింది. ఖరీఫ్ రాక ముందే ఈ పనులు పూర్తిచేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రజాప్రతినిధులు, అధికారుల సూచనలతో వెంటనే పనులను ప్రారంభిస్తాం. ఖరీఫ్ నాటికి పనులు పూర్తిచేసేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నాం. ఖరీఫ్ వ్యవసాయ సీజన్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం.



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేసిన శిలాఫలకం

వంకాయలపాటి వీరయ్య చౌదరి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు

» 26వ వర్ధంతి సభలో వీవీసీ మోటార్స్ అధినేత రాజేంద్రప్రసాద్

» ఖమ్మంలో పలు సేవా కార్యక్రమాలు



నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న వీవీసీ సంస్థల చైర్మన్ రాజేంద్రప్రసాద్(రాజా)

ఖమ్మం సంక్షేమ విభాగం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): వీవీసీ మోటార్స్, సంస్థల వ్యవస్థాపకుడు వంకాయలపాటి వీరయ్య చౌదరి స్ఫూర్తితో ప్రజా సేవా కార్యక్రమాలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొనసాగిస్తున్నామని వీవీసీ మోటర్స్ ఎండీ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్(రాజా) పేర్కొన్నారు. సోమవారం వంకాయలపాటి వీరయ్యచౌదరి 26వ వర్ధంతి కార్యక్రమాలను ఖమ్మంలోని ఆయన ఘాట్ వద్ద ఘనంగా నిర్వహించారు. వీవీసీ సంస్థల ఉద్యోగులు వీరయ్యచౌదరి ఘాట్‌లకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీవీసీ సంస్థల ఎండీ రాజేంద్రప్రసాద్ ఖమ్మంలో చలివేంద్రం ప్రారంభించారు. అనంతరం బోనకల్ రోడ్డులోని శ్రీదుర్గాభవాని ఆశ్రయంలో వృద్ధులకు నూతన వస్త్రాలను, సరుకులను పంపిణీ చేశారు. ప్రత్యేకంగా భోజనాలు చేయించి స్వయంగా వృద్ధులకు వడ్డించారు. వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్న నాగయ్యను అభినందించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వీవీసీ సంస్థలు కేవలం వ్యాపార దృక్పదమే కాకుండా వీరయ్యచౌదరి చూపిన సేవామార్గంలో పనిచేస్తుందన్నారు. నిరుద్యోగుల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించామన్నారు. నిరుద్యోగులు వీవీసీ షోరూమ్‌లకు వెళ్లి వివరాలు అందిస్తే ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. వీవీసీ సంస్థల ఆధ్వర్యంలో అంబులెన్స్‌లు, పార్థివ వాహనాలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేశామన్నారు. ఎటువంటి సేవా కార్యక్రమాలకైనా తమ సంస్థ సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వీవీసీ సంస్థల డైరెక్టర్స్ వీరేన్ చౌదరి, విక్రమాదిత్యచౌదరి, చైర్మన్ వంకాయల పాటి ద్రౌపతి పాల్గొన్నారు.

భూ భారతి వచ్చేసింది !

(5వ పేజీ తరువాయి)

వ్యాప్తంగా భూభారతి కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా 4మండలాల్లో అమలు చేస్తున్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు, కామరెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపూర్, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో భూభారతి పోర్టల్‌ను అమలు చేయనున్నారు.

3,700లకు పైగా పెండింగ్ దరఖాస్తులు

దరణి వెబ్‌సైట్ ద్వారా ఎంతోమంది రైతుల భూరికార్డులు ఆన్‌లైన్‌లో నమోదు కాకపోగా, నమోదైనవి సక్రమంగా లేవు. దీంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి రైతులు బారులు తీరుతున్నారు. అయితే సమస్యలను పరిష్కరించే అధికారం తహసీల్దార్ స్థాయిలో లేకపోవడం, వెబ్‌సైట్ నిర్వహణ, సమస్యల పరిష్కారం సక్రమంగా లేకపోవడంతో దరఖాస్తులు కుప్పలు తెప్పలుగా పేరుకుపోయాయి. ఈ కారణంగా ధరణి పట్ల రైతుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నది. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి 'భూభారతి' అందుబాటులోకి వచ్చింది. అయితే ఇది పూర్తిస్థాయిలో జూన్ 2నుంచి అందుబాటులోకి వస్తుందని అధికారులు చెబుతున్నారు.

జిల్లా రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలివే..

- పొజిషన్‌లో ఉన్నా ఇప్పటి వరకు ఆన్‌లైన్‌లో భూముల వివరాలు లేకపోవడం, నూతన పట్టా పాసుపుస్తకాలు రాకపోవడం.
- నూతన పాసుపుస్తకాలు వచ్చినా పూర్తిస్థాయిలో విస్తీర్ణం నమోదు కాకపోవడం.
- పట్టా భూములు అసైన్డ్, అసైన్డ్ భూములు పట్టాలుగా నమోదవడం.
- ఒకరికి చెందిన భూములు మరొకరి పేరు మీద నమోదవడం. ఫలితంగా గ్రామాల్లో పెరుగుతున్న భూ తగాదాలు.
- విస్తీర్ణం హెచ్చుతగ్గుల (ఆర్ఎస్సార్) సమస్య కారణంగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడం, స్లాట్ రద్దయితే చెల్లించిన డబ్బులు తిరిగి రాకపోవడం.
- ఎలాంటి కారణాలు లేకుండా దరఖాస్తుల తిరస్కరించడం వంటి సమస్యలు పేరుకుపోయాయి.

జిల్లాలో సాదాబైనామాల పెండింగ్ దరఖాస్తులు:1,11,443

జిల్లాలో ధరణిలో పెండింగ్ దరఖాస్తులు

డివిజన్	తహసీల్దార్ల వద్ద	ఆర్డీవోల వద్ద	అదనపు కలెక్టర్‌వద్ద	కలెక్టర్ లాగిన్‌లో
ఖమ్మం	1086	444	632	404
కల్లూరు	456	185	209	224
మొత్తం	1542	629	841	628

ఆర్చరీ అభివృద్ధి కమిటీలో పుట్టా శంకరయ్య

ఖమ్మం స్పోర్ట్స్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఆర్చరీ క్రీడ అభివృద్ధి కమిటీలో ఉమ్మడి జిల్లాకు చెందిన పుట్టా శంకరయ్యకు చోటు దక్కింది. ఈ మేరకు సోమవారం ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆరుగురు సభ్యులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేస్తూ సర్క్యూలర్ జారీ చేసింది. ఈ కమిటీ దేశంలోని అన్ని ప్రాంతాల్లో ఆర్చరీ క్రీడను త్వరితగతిన అభివృద్ధి చేయడం, క్రీడాకారులకు సరైన వసతులు కల్పించడం, అంతర్జాతీయ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు మెళుకువలు నేర్పి పతకాలు తెచ్చేలా తోడ్పడటం, ముఖ్యంగా గిరిజన వెనుకబడిన ప్రాంతాలలో క్రీడాభివృద్ధికి కృషి చేయడం వంటి వాటిపై రోడ్‌మ్యాప్ ఆధారంగా పనిచేయనుంది. ఆర్చరీ డెవలప్‌మెంట్ కమిటీలో తెలంగాణ తరుపున ఎన్నికైన శంకరయ్యను జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షుడు సాదుల సారంగపాణి, డీవైఎస్‌వో సునిల్‌రెడ్డి, పలు క్రీడా సంఘాల బాధ్యులు అభినందించారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతి

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వృద్ధుడు మృతిచెందిన సంఘటన అశ్వారావుపేటలో సోమవారం జరిగింది. దాదాపు 70 ఏళ్ల వయసు కలిగిన వృద్ధుడు ఆదివారం రాత్రి సమయంలో బస్టాండ్ వద్ద పడి ఉన్నాడు. అపస్మారక స్థితిలో ఉన్న వృద్ధుడిని ప్రయాణికులు అందించిన సమాచారంతో అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం గదిలో భద్రపరిచారు. గుర్తుతెలియని వృద్ధుడి వివరాలు తెలిస్తే తమకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

'భూ భారతి' సమీక్షలో కలెక్టర్లు



భూ భారతి పోర్టల్ ప్రారంభోత్సవ సందర్భంగా హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఖమ్మం ఇన్‌చార్జ్ కలెక్టర్ శ్రీజ, భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పాల్గొన్నారు.



24 గంటల్లో కేసు ఛేదించిన పోలీసులు

20 తులాల బంగారం, 20 తులాల వెండి స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను

ఇల్లెందు టౌన్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): బంగారం చోరీ జరిగిన 24గంటల్లోనే కేసులు ఛేదించి బంగారంతోపాటు దొంగను ఇల్లెందు పోలీసులు అరెస్టు చేశారు. ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను, సీఐ బత్తుల సత్యనారాయణ సోమవారం ఇల్లెందు పోలీస్‌స్టేషన్‌లో కేసు వివరాలను వెల్లడించారు. ఇల్లెందు పట్టణంలోని బస్టాండ్ సివిల్‌లైన్‌కు చెందిన ఓ వ్యక్తి ఇంట్లో ఈ నెల11 తెల్లవారుఝామున ఇంట్లోకి వచ్చిన దొంగ 20తులాల బంగారం, 20 తులాల వెండి, రూ.5వేల నగదును హైదరాబాద్‌కు చెందిన రాహుల్ కోరీ అనే దొంగ చోరీ చేశాడు. అర్ధరాత్రి సమయంలో చోరీ జరగ్గా 12న చోరీ సంఘటనపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తును వేగవంతం చేయడంతోపాటు చోరీకి పాల్పడిన రాహుల్ కోరీని సోమవారం అరెస్టు చేసినట్లు వెల్లడించారు. బస్టాండ్ సెంటరులోని సీసీ కెమెరా సహాయంతో దొంగను పట్టుకున్నట్లుగా డీఎస్పీ తెలిపారు. సంఘటన జరిగిన 24గంటల్లోపే పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి దొంగను పట్టుకోవడంతోపాటు సొమ్మును రికవరి చేయడం అభినందనీయమన్నారు. దర్యాప్తు చేసిన పోలీసులను అభినందించడంతోపాటు వారికి నగదు రివార్డును జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అందచేశారు. పట్టణ ప్రజలు రాత్రి సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని, వేసవి కాలం కావడంతో ఆరుబాయటనే నిద్రించే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు పాటించాలని డీఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో ఇల్లెందు ఎస్ఐలు నాగుల్ మీరా, సూర్యానాయక్ తదితులు పాల్గొన్నారు.

బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

» నివాళులర్పించిన అదనపు కలెక్టర్లు డా.శ్రీజ, శ్రీనివాసరెడ్డి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

ఖమ్మం కలెక్టరేట్/ కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): బడుగు, బలహీనవర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన మహనీయుడు, నవభారత నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ అ ని ఖమ్మం అదనపు కలెక్టర్లు శ్రీజ, పి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఖమ్మంలోని జడ్పీ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్. బీఆర్. అంబేద్కర్ అన్నారు. సమాజంలో అంటరానితనం, బానిసత్వం, అస్పృశ్యతల నిర్మూలనకు, వివక్షపై అలుపెరుగని పోరా టం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అందరూ సమానంగా, ప్రతిఒక్కరికీ ఓటు హక్కు, రిజర్వేషన్లు, అన్ని వెనుకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్యకారణం అంబేద్కర్ పోరాటమేన్నారు. అందరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ రచించి రాజ్యాంగం వల్లనే మనమంతా ప్రజాస్వామ్యంలో బలంగా నిలబడగలిగామన్నారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, డాక్టర్ బీఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ కొట్టే సుధాకర్, అధ్యక్షుడు తూరుగంటి అంజయ్య మాదిగ, గౌరవ అధ్యక్షులు మట్టే గురుమూర్తి, నందిపాటి మనోహర్ ప్రజాప్రతినిధులు, వివిధ సంఘా ల బాధ్యులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన భద్రాద్రి కలెక్టర్, ఎస్పీ

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): అవమానాలకు ఆయుధంగా మలుచుకొని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా ఎస్సీ సంక్షేమశాఖ, ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ అడుగు జాడల్లో ప్రతిఒక్కరూ నడవాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, ఆయన అందరి వాడని ఎస్పీ రోహిత్‌రాజు తెలిపారు. ఆర్బీఐ ఏర్పాటుకు మూలకారకులు అంబేద్కర్ అని తెలిపారు. మహనీయుల సిద్ధాంతాలను నేటి తరాల వారు తెలుసుకోవాలని సూచించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సమాజ మార్పునకు చదువే మూలమని నిరూపించిన మహానుభావుడు అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తి భారత గడ్డపై పుట్టడం ఎంతో గర్వకారణమన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని అనసూర్య, కార్యాలయ సూపరింటెండెంట్ హనుమంతురావు, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, ఉత్సవ కమిటీ సభ్యులు కమిటీ కన్వీనర్ మారపాక రమేష్, దళిత సంఘ నాయకులు జెబి .శౌరీ, యెర్రా కామేష్, కూసపాటి శ్రీనివాస్, మందా హనుమంత్, మద్దెల శివకుమార్, తాళ్లూరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



పూలమాల వేస్తున్న కలెక్టర్, ఎస్పీ

స్తంభాద్రి లక్ష్మీ నరసింహా స్వామి గిరి ప్రదక్షిణం



గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

ఖమ్మం ఖానాపురం హవేలి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): స్వయంభు దివ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న స్తంభాద్రి లక్ష్మీ నరసింహస్వామి (గుట్ట) గిరి ప్రదక్షిణ సోమవారం శోభాయమానంగా నిర్వహించారు. ఆలయ అర్చక బృందం, దేవాదాయ శాఖ అధికారులు, భక్త బృందాల ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని ప్రత్యేక పల్లకిలో గిరి ప్రదక్షిణలో ఊరేగించారు. ఆలయ ప్రధాన అర్చకులు నరహరి నర్సింహాచార్యులు, రామకృష్ణా చార్యులు, శ్రీనివాసచార్యులు, ఆలయ కార్య నిర్వాహణ అధికారి కొత్తూరు జగన్‌మోహన్‌రావు, దేవాదాయ శాఖ అధికారులు, భక్తబృందాల ఆధ్వర్యంలో స్వామి వారి గిరి ప్రదక్షణ సాగింది. లోక కల్యాణార్థం ప్రతి నెల స్వామి వారి జన్మ నక్షత్రం రోజన స్తంభాద్రి గిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో, అర్చక బృందం తెలిపింది. ఫిబ్రవరి 18న మొట్టమొదటి సారి ప్రారంభించిన గిర ప్రదక్షిణకు భక్తుల నుంచి అనూహ్య స్పందన రావడంతో ప్రతి నెల స్వామి వారి జన్మనక్షత్రం రోజున అశేష భక్త జనుల నడుమ స్వామివారి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. సుమారు రెండు కిలోమీటర్ల వరకు ఉండటంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండ మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించారు. ప్రదక్షిణ అనంతరం కొండపై ప్రత్యేక వేదికపై ఏర్పాటు చేసిన జ్యోతిని వెలిగించి భక్తులు దివ్యజ్యోతి దర్శనం చేసుకున్నారు.



గుట్టపైన జ్యోతిని వెలిగిస్తున్న అర్చకులు

ఆంధ్రజ్యోతి లక్కీడ్రా విజేతలకు
బహుమతుల అందజేత

ఖమ్మం, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): అక్షరమే ఆయుధంగా సాగుతున్న ఆంధ్రజ్యోతి 22 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయిలో నిర్వహించిన లక్కీ డ్రాలో విజేతలకు బ్రాంచ్ మేనేజరు తాళ్లూరి పుల్లారావు, సర్క్యులేషన్ మేనేజర్ మొగలపు వెంకటసూర్యనారాయణ బహుమతులు అందజేశారు. లక్కీ డ్రా నిర్వాహణలో భాగంగా నెలల వారీగా కూపన్లను ప్రచురించి పాఠకుల నుంచి వాటిని స్వీకరించిన అనంతరం మార్చి 24వ తేదీన జిల్లా స్థాయిలో డ్రా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా డ్రా తీసి విజేతలను ప్రకటించారు. ఆయా విజేతల్లో ద్వితీయ బహుమతి పొందిన ఖమ్మం ఖానాపురం హవేలికి చెందిన వెలిశాల శివరాణికి 185 లీటర్ల రిఫ్రిజిరేటర్, ఖమ్మం తుమ్మలగడ్డకు చెందిన తృతీయ బహుమతి విజేత కొమ్ము భవాని రాజ్‌కు 32 ఇంచెస్ టీవీని సోమవారం అందించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజరు పుల్లారావు మాట్లాడుతూ లక్కీ డ్రాలో కన్సోలేషన్ ప్రైజ్‌లు గెలుపొందిన వారికి కూడా బహుమతులు అందజేయడం జరుగుతోందన్నారు. ప్రకటించిన విజేతల్లో ఇప్పటికే పలువురు తమ బహుమతులు తీసుకెళ్తున్నారనీ, తీసుకెళ్లని వారు ఎవరైనా ఉంటే ఖమ్మంలోని యూనిట్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కాగా ఆంధ్రజ్యోతి లక్కీ డ్రాలో బహుమతులు అందుకున్న విజేతలు హర్షం వ్యక్తం చేశారు.



శివరాణికి ద్వితీయ బహుమతిని అందజేస్తున్న ఆంధ్రజ్యోతి ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ తాళ్లూరి పుల్లారావు



భవానిరాజ్‌కు తృతీయ బహుమతిని అందిస్తున్న బ్రాంచ్ మేనేజర్ పుల్లారావు



కన్సోలేషన్ బహుమతిని అందజేస్తున్న సర్క్యులేషన్ మేనేజర్ సూర్యనారాయణ

కొత్తగూడెం చేరుకున్న ఉద్యమకారుల చైతన్యయాత్ర

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాసరావు చేపట్టిన తెలంగాణ ఉద్యమకారుల చైతన్యయాత్ర ఆదివారం రాత్రి కొత్తగూడెం చేరుకుంది. జిల్లా జనరల్ సెక్రటరీ కేజీఎస్ మాథ్యూస్ ఆధ్వర్యంలో కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటరులో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణలోని అన్ని జిల్లాలోని చైతన్యయాత్రలో భాగంగా జిల్లా పర్యటన వచ్చిన శ్రీనివాసరావుకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. పోస్టాఫీస్ సెంటరులోని అంబేద్కర్ విగ్రహానికి ఉద్యమకారులతో పూలమాలను వేశారు. ఆయన మాట్లాడుతూ మార్చి 23న చైతన్య యాత్ర ప్రారంభించి తెలంగాణలోని అన్ని జిల్లాలోని తెలంగాణ ఉద్యమకారులను కలుస్తూ చైతన్య యాత్ర కొసాగుతుందని తెలిపారు. 21న సికింద్రాబాద్‌లో ఉద్యమకారుల ప్లీనరీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే జూన్2న అన్ని జిల్లాల కలెక్టరేట్ ఎదుట ఉద్యమకారులు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. వీరస్వామి, డి. నాగయ్య, ఎండి. గౌస్, పి. రంచందర్, కొమరయ్య, ఎ. రాజయ్య, దామరకొండ మల్లయ్య, సీహెచ్. కృష్ణార్జున రావు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



చైతన్యయాత్రకు స్వాగతం పలుకుతున్న సభ్యులు

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం: ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): దేశాన్ని పాలిస్తున్న మతోన్మాద శక్తులతో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, ఈ శక్తుల నుంచి రాజ్యాంగాన్ని దేశాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం సీపీఐ జిల్లా కార్యాలయం, బాబూ క్యాంపు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తదితర ప్రాంతాల్లో అంబేద్కర్ చిత్ర పటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారానే సాంఘీక అసమానతల్ని రూపుమాపాలని అం బేద్కర్ తెలిపాడని, సోషలిజం కోసం ఆయన కలలుకన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి.వీరస్వామి, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్‌రావు, భూక్య దస్రు, జక్కుల రాములు, భూక్యా శ్రీనివాస్, ఎస్‌కె. ఫహీమ్, ధనలక్ష్మి, కె.రత్నకుమారి, నిమ్మగడ్డ వెంకటేశ్వర రావు, కిష్టాఫర్, బత్తుల సురేష్, నేరళ్ళ రమేష్, ధర్మరాజు యూసుఫ్, బోయిన విజయ్‌కుమార్, పి.సత్యనారాయణా చారి, దుర్గ, బండి నర్సింహా, నూనావత్ గోవింద్, జ.గట్టయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కార్మికులకు నూతన దుస్తుల పంపిణీ

ఖమ్మం సంక్షేమ విభాగం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగర పాలక సంస్థలోని పారిశుధ్య కార్మికులకు కమిషనర్ అభిషేక్ అగస్త్య నాణ్యమైన నూతన వస్త్రాలను సోమవారం పంపిణీ చేశారు. హైదరాబాద్‌లోని ప్రభుత్వ కాంట్రాక్టు సంస్థ హాకా నుంచి దుస్తులను ప్రత్యేకంగా తెప్పించారు. మహిళా పారిశుధ్య కార్మికులకు నేతతో కూడిన జరీ అంచు చీరలు, జాకెట్‌లు, సబ్బులు, కొబ్బరి నూనే ప్యాకెట్‌లు, పురుషులకు ఖాకీ దుస్తులను పంపిణీ చేశారు. ఖమ్మం నగర పాలక సంస్థలోని మొత్తం 750 మంది కార్మికుల వరకు నూతన దుస్తులు అందనున్నాయి. కాగా సోమవారం కేఎంసీలో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ అభిషేక్ అగస్త్య పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలను, సరుకులను పంపిణీ చేశారు. ఏఎంసీ ఆహ్మద్ షఫీ ఉల్లా, పారిశుధ్య పర్యవేక్షకులు సాంబయ్య, మెప్మా టీఎంసీ గుడిపూడి సుజాత, సీవో ద్రౌపది పాల్గొన్నారు.



కార్మికులకు దుస్తులను పంపిణీ చేస్తున్న కమిషనర్ అభిషేక్ అగస్త్య

మరణంలోనూ వీడని బంధం

గంట వ్యవధిలోనే భార్యా, భర్తల మృతి, రామచంద్రాపురంలో విషాదం

నేలకొండపల్లి,ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): గంట వ్యవధిలోనే భార్యా, భర్తలు మృతి చెందిన విషాదకర సంఘటన మండల పరిధిలోని రామచంద్రాపురంలో సోమవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నేలకొండపల్లి మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన బూదాటి హనుమారెడ్డి(85), యశోదమ్మ(70) దంపతులు ఒకరి తర్వాత ఒకరు గంట వ్యవధిలోనే మృతి చెందారు. హనుమారెడ్డికి ఇటీవల కాలు విరిగింది. కాలు కట్టుకుందనుకునే లోపు చేయి విరిగింది. దీంతో ఖమ్మంలో ఉంటున్న కుమారుడు రమేష్‌రెడ్డి తల్లిదండ్రులను ఖమ్మంలోని ఇంటికి తీసుకెళ్లాడు. కండక్టర్‌గా పని చేస్తున్న రమేష్‌రెడ్డి సోమవారం విధులకు వెళ్లగా, కోడలు పక్కింటికి వెళ్లింది. హనుమారెడ్డి మంచినీళ్లు కావాలని భార్య యశోదమ్మను అడిగాడు. యశోదమ్మ నీళ్లు చేతికివ్వబోగా, కిందపడ్డాయి. ఆమె కాలు నీళ్లపై పడటంతో జారి కిందపడింది. తల బలంగా మంచం కోడుకు కొట్టుకుని అక్కడికక్కడే మృతి చెందింది. దీన్ని చూసిన హనుమారెడ్డి స్పృహ తప్పి పడిపోయి, కోమాలోకి వెళ్లాడు. పక్కింటికి వెళ్లిన కోడలు వచ్చే సరికి ఇద్దరూ కింద పడి ఉండటంతో వైద్యం కోసం హాస్పిటల్‌కు తరలించింది. యశోదమ్మ అప్పటికే మృతి చెందగా, హనుమారెడ్డి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాలను రామచంద్రాపురంలో దహన సంస్కారాలు నిర్వహించారు.




యశోదమ్మ, హనుమారెడ్డి (ఫైల్)

కవల ఆడ పిల్లలను పెంచలేం

- ఖమ్మం ఐసీడీఎస్ అధికారులకు అప్పగించిన తల్లిదండ్రులు
- ఇప్పటికే ఇద్దరు ఆడపిల్లలు ఉండటంతో ఆర్థిక భారమని ఆవేదన
- అక్రమ దత్తతనుంచి పిల్లలను విడిపించిన ఐసీడీఎస్ అధికారులు

ఖమ్మంఖానాపురంహవేలి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా చింతకాని మండలంలోని ఓగ్రామానికి చెందిన తల్లిదండ్రులు తమకు కలిగిన కవల ఆడపిల్లలను పెంచలేమని సోమవారం ఐసీడీఎస్ అధికారులకు అప్పగించారు. పేద కుటుంబానికి చెందిన తమకు ఇప్పటికే ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, ఈ క్రమంలో మరో ఇద్దరు ఆడ పిల్లలు పుట్టడంతో వారి పోషణ తమ వల్ల కాదని ఐసీడీఎస్ అధికారులకు అప్పగించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. చింతకాని మండలంలోని ఓ గ్రామానికి చెందిన తల్లితండ్రులు వారికి పుట్టిన కవల ఆడపిల్లలను పోషించలేమని అక్రమ దత్తత పద్ధతిలో వారిని మరొకరికి విక్రయించినట్లు ఖమ్మం ఐసీడీఎస్ అధికారులు గుర్తించారు. దీంతో అధికారులు విచారణ చేయించి అక్రమంగా పిల్లలను దత్తత తీసుకున్న వారి నుంచి ఆ కవల పిల్లలను స్వాధీనం చేసుకొని సీడబ్ల్యూసీ బెంచ్ ముందు ప్రవేశపెట్టారు. కవల ఆడ పిల్లల తల్లితండ్రులు, అక్రమంగా దత్తత తీసుకున్న వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. అయితే తాము కవల ఆడపిల్లలను పోషించలేమని, తమకు ఇప్పటికే ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని తల్లిదండ్రులు ఐసీడీఎస్ అధికారులకు తేల్చి చెప్పారు. దాంతో ఆ కవల ఆడపిల్లలను అధికారులు స్వాధీనం చేసుకొని ఖమ్మం నగరంలోని శిశుగృహంలో ఆశ్రయం కల్పించారు. తల్లిదండ్రుల ఇష్టప్రకారమే చిన్నారులను తీసుకున్నామని జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి రాంగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ చిన్నారులను చట్ట ప్రకారం దత్తతకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ అక్రమదత్తతకు ఇద్దరు మహిళలు సహకరించినట్లు తెలుస్తోంది. వారి నుంచి వివరాలు సేకరిస్తున్నారు. అక్రమ దత్తతతో చిన్నారులను తీసుకుంటే కేసులు నమోదు చేస్తామని డీడబ్ల్యూఓ తెలిపారు. పిల్లలు కావాలనే తల్లిదండ్రులు మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులను సంప్రదిస్తే చట్ట ప్రకారం దత్తతకు చిన్నారులను అప్పగిస్తామని తెలిపారు.

పోలీసులు వేధిస్తున్నారంటూ ఆత్మహత్యాయత్నం

- పురుగులమందు తాగిన వ్యక్తి
- ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స
- విచారణ నిమిత్తం ఫోన్ చేశాం, ఇబ్బంది పెట్టలేదు: కొణిజర్ల ఎస్‌ఐ
- పోలీసుల మనోభావాలు దెబ్బతీయడం సరికాదు: వైరా ఏసీపీ రెహమాన్



కొణిజర్ల, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఓ కేసు విషయంలో ఎస్‌ఐతో పాటు కొందరు వ్యక్తులు ఇబ్బందుదు పెడుతున్నారని ఆరోపిస్తూ ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం రామనర్సయ్యనగర్‌లో సోమవారం ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేశాడు. గ్రామానికి చెందిన జటపిట రవి అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. ప్రస్తుతం అతడు ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కొణిజర్ల మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికను ఓర్సు నరసింహారావు అనే వ్యక్తి జటపిట రవికి చెందిన బైక్‌పై తీసుకెళ్లాడని ఈనెల 10న బాలిక తండ్రి కొణిజర్ల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదుతో బైక్ ఓనర్ అయిన రవిని పోలీసులు విచారణ నిమిత్తం పోలీస్టేషన్‌కు రావాలని పిలిచారు. అయితే తనకు సబంధం లేని కేసు విషయంలో కొణిజర్ల ఎస్‌ఐ సూరజ్‌తో పాటు కొందరు నాయకులు, ప్రైవేటు వ్యక్తులు తనను బెదిరిస్తున్నారని ఆరోపిస్తూ బాధితుడు జటపిట రవి సెల్ఫీ వీడియో తీసుకొని పురుగుల మందు తాగాడు. ఖమ్మం నగర సమీపంలోని వైఎస్ఆర్ నగర్ వద్ద పురుగుల మందుతాగిన రవి తన బంధువులకు ఫోన్ చేసి చెప్పాడు. దాంతో వారు వచ్చి అతడిని ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కొణిజర్ల ఎస్‌ఐ సూరజ్ స్పందిస్తూ ఓ మైనర్ బాలికకు సంబంధించిన కేసు విషయంలో విచారించేందుకు జటపిట రవి అనే వ్యక్తిని విచారణ నిమిత్తం పోలీస్‌స్టేషన్‌కు రావాలని పిలిచామని, కానీ అతడిని తాము ఎలాంటి ఇబ్బంది కానీ, ఒత్తిడి కానీ పెట్టలేదన్నారు.

అసత్య ఆరోపణలు చేయటం సరికాదు: వైరా ఏసీపీ రెహమాన్

జటపీట రవి అనే వ్యక్తి వద్ద ట్రాలీ డ్రైవర్‌గా పనిచేస్తున్న మల్లుపల్లి గ్రామానికి చెందిన వివాహితుడైన ఒరుసు నరసింహారావు (30) ఓ మైనర్ బాలికను మాయమాటలతో 8 ఏప్రిల్ 2025న కిడ్నాప్ చేశారని బాలిక తల్లిదండ్రులు 10ఏప్రిల్ 2025న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొణిజర్ల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదుచేసినట్లు వైరా ఏసీపీ రెహమాన్ తెలిపారు. అప్పటికే సెలవుపై వెళ్లిన కొణిజర్ల ఎస్‌ఐ 14వ తేదీన తిరిగి విధులకు హాజరయ్యాడని తెలిపారు. బాలిక తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి బాలిక కిడ్నాప్ వ్యవహారంలో రామనరసయ్యనగర్‌కు చెందిన జటపీట రవి ప్రోద్బలం ఉందని, అతడే తన బైక్ ఇచ్చి బాలిక కిడ్నాప్‌నకు సహకించారని బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారన్నారు. ఈ నేపథ్యంలో కొణిజర్ల ఎస్‌ఐ జటపీట రవికి ఫోన్‌చేసి బాలిక కిడ్నాప్ కేసు విచారణలో భాగంగా పోలీస్‌స్టేషన్‌కు రావాలని సూచించగా కిడ్నాప్ కేసుతో తనకు సంబంధం లేదని అతడు ఫోన్‌కాల్ కట్‌చేశాడని తెలిపారు. కానీ ఆ తరువాత కొణిజర్ల ఎస్‌ఐ తనను వేధిస్తున్నారంటూ అసత్య ఆరోపణలు చేస్తూ రవి పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్‌చేసి పోలీసుల మనోభావాలను తీసే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. బాలిక కిడ్నాప్ కేసును త్వరలోనే ఛేదిస్తామన్నారు.

తల్లి మందలించిందని
కూతురు ఆత్మహత్య

మధిరరూరల్, ఏప్రిల్14 (ఆంధ్రజ్యోతి): తల్లి మందలించిందని క్షణికావేశంలో కూతురు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం ఖమ్మం జిల్లాలోని మధిర పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో జరిగింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మధిర మునిసిపాలిటీ పరిధిలోని శ్రీనగర్ కాలనీ ట్యాంక్‌బండ్ ప్రాంతానికి చెందిన బల్సుపూరి యాదగిరి కుమార్తె అయిన ఈక్షిత(23)కు 15 నెలల క్రితం వివాహం జరిగింది. ఈమెకు ఐదు నెలల బాబు ఉన్నాడు. వరంగల్ జిల్లా స్టేషన్‌ఘనపూర్‌కు చెందిన కానిస్టేబుల్‌కు ఇచ్చి వివాహం చేశారు. బాబుతో కలసి పుట్టింటి వద్దనే ఉన్న ఈక్షితను ఇంట్లో ఏమి పనియేయటంలేదని, ఖాళీగా ఉంటున్నావని తల్లి మందలించింది. దీంతో మనస్తాపానికి గురై క్షణికావేశంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు చేసుకుంది. మధిర టౌన్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని వివరాలు నమోదుచేసుకున్నారు. మృతురాలి తండ్రి యాదగిరి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

పురుగుల మందు తాగి యువకుడు..



అశ్వారావుపేటరూరల్: పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈసంఘటన మండలంలో ఆదివారం రాత్రి జరిగింది. పోలీసులు, కుటుంబసభ్యుల వివరాల ప్రకారం.. మండలంలోని నల్లబాడు గ్రామానికి చెందిన గడ్డం ప్రసాద్(26) ఉగాది నుంచి అతిగా మద్యం తాగుతున్నాడు. కూలీ పనులు చేసుకుని జీవించే ప్రసాద్ పనులను మానేసి రోడ్ల వెంట తిరుగుతూ తనలో తానే మాట్లాడుకుంటున్నాడు. ఇదే సమయంలో ఆదివారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. రాత్రి తొమ్మిది సమయంలో రాజానగరం వద్ద ప్రసాద్ రోడ్డుపై పడి ఉండటంతో అక్కడి వారు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.వారు వచ్చి చూడగా ప్రసాద్ పురుగుల మందు తాగి నురగలు కక్కుతున్నాడు. అశ్వారావుపేటలోని ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు అవివాహితుడు. మృతుడు తల్లి సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో
టీబీజీకేఎస్ నాయకుడి దుర్మరణం

కొత్తగూడెం పారిశ్రామికవాడల్లో విషాదఛాయలు



శంకర్

చుంచుపల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనంతో రోడ్డు దాటుతున్న క్రమంలో వెనక నుంచి మరో ద్విచక్ర వాహనం బలంగా ఢీకొట్టగా టీబీజీకెఎస్ సెంట్రల్ కమిటీ సభ్యుడు, కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు రాసూరి శంకర్(58) మృతి చెందారు. కొత్తగూడెంలో సోమవారం ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికులు వివరాల ప్రకారం.. రాసూరి శంకర్ కొత్తగూడెంలో పనులు ముగించుకుని చుంచుపల్లి మండలంలోని గౌతంపూర్‌కు వెళుతున్నాడు. ఈ క్రమంలో ధన్బాద్ పంచాయతీ వద్ద గల పోచమ్మ గుడి నుంచి గౌతంపూర్ వెళ్లేందుకు ఇండికేటర్ వేసి రోడ్డు దాటుతున్నాడు. ఈక్రమంలో కొత్తగూడెం నుంచి విజయవాడకు వెళుతున్న ఒరిస్సాకు చెందిన వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వేగంగా వచ్చి శంకర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారు. తలకు తీవ్రమైన గాయం కావడంతో స్థానికులు 108లో సింగరేణి ప్రధాన ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్సను అందించేందుకు ఆయన్ను హైదారాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు సన్నిహితులు తెలిపారు. ఈ ఘటనపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని టూటౌన్ సీఐ రమేష్ ఆంధ్రజ్యోతికి తెలిపారు. మృతుడు శంకర్‌కు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఒక కుమార్తె వివాహం చేశారు. ఇటీవల జరిగిన మెడికల్ బోర్డు అన్‌ఫిట్ అయ్యి తన ఉద్యోగాన్ని కుమార్తెకు ఇవ్వాలన్న ఆలోచనలో ఉన్నారు. కార్మిక నేత మృతితో పారిశ్రామికవాడల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

పాఠశాల బస్ ఢీ: వ్యక్తి మృతి

ఖమ్మంరూరల్: ఖమ్మం నగరానికి చెందిన ఓప్రైవేటు పాఠశాల బస్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని గుదిమళ్లలో సోమవారం చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాఠశాల ప్రచారం కోసం ఖమ్మం నగరానికి చెందిన ఓప్రైవేటు పాఠశాలబస్ గుదిమళ్లకు వచ్చింది. గుదిమళ్ల గ్రామానికి చెందిన చెరుకుపల్లి నరసింహాలు(40) గ్రామంలో నడుచుకుంటూ వెళ్తుండగా పాఠశాల బస్ ఢీ కొంది. దీంతో నరసింహాలు అక్కడికక్కడే మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఇన్‌స్పెక్టర్ రాజు కేసు నమోదు చేశారు.



సత్తుపల్లిలో దొంగకు దేహశుద్ధి

సెల్‌ఫోన్లు చోరీ చేసి పారిపోతుండగా బాధితులకు చిక్కిన వైనం

సత్తుపల్లిరూరల్, ఏప్రిల్14 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్టాండ్‌లో రెండుసెల్‌ఫోన్లను చోరీచేసి పరారవుతున్న దొంగను పట్టుకున్న స్థానికులు దేహశుద్ధి చేశారు. తర్వాత పోలీసులకు అప్పగించారు. ఈ సంఘటన సత్తుపల్లి పట్టణంలోని సోమవారం చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్టాండ్‌ని బస్సుల కోసం వేచియున్న పలువురి వద్ద నుంచి సెల్‌ఫోన్లను ఇద్దరు దొంగలు అపహరించారు. గమనించిన బాధితులు, స్థానికులు వెంబడించడంతో బస్టాండ్ ఇన్‌గేట్ నుంచి బయటకు వేగంగా పరిగెత్తారు. అంబేద్కర్ విగ్రహా వైపునుంచి ఫారెస్ట్ ఆఫీస్ ఎదురుగా జాతీయ రహదారిపై డివైడర్ దూకి వైఎస్ఆర్ విగ్రహం వెనుకనున్న బీఎస్ఎన్ఎల్ ఆఫీస్‌లోకి దూకారు. ఈ క్రమంలో ఒకదొంగ పరారవ్వగా మరొకడు దొరకడంతో స్థానికులు దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు.



అంబేద్కర్‌కు ఘన నివాళి



రాజ్యాంగ రూపకర్త బీఆర్ అంబేద్కర్ 135వ జయంతిని సోమవారం జిల్లా ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ సీఈవో నాగపద్మజ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. భావితరాలకు స్ఫూర్తి అంబేద్కర్ అని పాలేరు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్‌రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. కూసుమంచి మండలం రాజుపేట బస్టాండ్ సెంటర్లో అంబేత్కర్, బాబూ జగ్జీవన్‌రావు విగ్రహాలను ఆవిష్కరించారు. బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్‌రెడ్డి కాకరవాయిలో నివాళులర్పించారు.

: నెట్‌వర్క్



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న టీఎన్జీవో నాయకులు



రాజుపేటలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కందాళ, సండ్ర



బీఆర్ఎస్ కార్యాలయంలో..





జడ్పీలో నివాళులు అర్పిస్తున్న డిప్యూటీ సీఈవో, కేఎంసీలో మాట్లాడుతున్న కమిషనర్, నివాళులర్పిస్తున్న ఎంపీ రామసహాయం



నేలకొండపల్లి సీహెచ్‌సీలో..





నివాళులర్పిస్తున్న బీజేపీ నేత సుధాకరరెడ్డి, మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పింగిళి, పింజరమడుగులో విగ్రహావిష్కరణ చేస్తున్న మువ్వా



జిల్లా జనరల్ ఆస్పత్రిలో..



బీజేవోస్, టీఎన్జీవోస్ నాయకులు




ఖమ్మం నూతన బస్టాండ్‌లో, అంబేద్కర్ ప్రజాసంక్షేమసంఘం ఆధ్వర్యంలో ..



తిరుమలాయపాలెంలో..






ఎస్‌బీఐ ఆధ్వర్యంలో.., నివాళులర్పిస్తున్న తాంధ్ర, గల్లా, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, నాయుడుపేటలో కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

ప్రతిభను గుర్తించని కేఎంసీ

- వార్డు ఆఫీసర్లలో ఐటీ దిగ్గజాలు
- ఇప్పటికి ఇంటర్, పీజీడీసీఏ లే ఇన్‌చార్జులు
- ఐటీ ప్రక్షాళన జోలికి వెళ్లని అధికారులు
- లోపల అధికారులు, బయట బంధువుల మీసేవలు



ఐటీ విభాగంలో పనులు చక్కబెడుతున్న రెవెన్యూ అధికారి

ఖమ్మంసంక్షేమవిభాగం,ఏప్రిల్14 (ఆంధ్ర జ్యోతి): పెరుగుతున్న జనాభాతో పాటుగా ఆదాయ వనరులు పెంచుకుంటూ కేఎంసీ అభివృద్ధిలో హైదరాబాద్, వరంగల్ మహానగరాలకు ధీటుగా ఉంది. అయితే ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో మాత్రం అవినీతి మరకలు కొనసాగుతూనే ఉన్నాయి. రెవెన్యూ విభాగానికి చెందిన ఓ ముఖ్యమైన అధికారి ఐటీ విభాగం తోడు కావటంతో దొంగా పోలీసు ఆటగా ఖమ్మం నగర పాలక సంస్థ పరిపాలనపై విమర్శలు వెలువడుతున్నాయి.

సెల్ఫ్ మ్యూటేషన్, ట్రేడ్ లైసెన్స్‌లు జారీ

వాటర్ ట్యాక్స్‌లు, ఎల్ఆర్ఎస్‌లో లాగిన్‌లో ఇటీవల అనేక విమర్శలు వెలువడుతున్నాయి. రెవెన్యూ విభాగానికి చెందిన ఓ ముఖ్యమైన అధికారి ఇటీవల కాలంలో ఏకంగా ఐటీ విభాగంలోనే కూర్చీ వేసుకొని పనులు చక్క బెడుతున్నారు. సెల్ఫ్ మ్యూటేషన్‌లో పన్నుల తగ్గింపు నుంచి అనేక సర్దుబాట్లు జరిగినట్లు బహిరంగ ఆరోపణలు వ్యాపించాయి. ఇటీవల కాలంలో సంబంధం లేని ఎల్ఆర్ఎస్ లాగిన్‌లో చేసి కొని పనులు సర్దుబాటు చేశారని ఆరోపణలు ఉన్నాయి. ట్రేడ్ లైసెన్స్‌ల జారీలోను అనేక అక్రమాలు జరిగినట్లు తెలుస్తోంది.

ప్రతిభను గుర్తించని కేఎంసీ

గ్రూప్4 ఉద్యోగాల్లో ఖమ్మం నగర పాలక సంస్థకు 40మందిని కేటాయించారు. వారిలో ఐటీలో దిగ్గజాలు ఉన్నారు. ప్రతిభ కలిగిన వారిని ఐటీ విభాగంలో నియామకం చేసేందుకు కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రారంభంలోనే అసిస్టెంట్ కమిషనర్ ఆహ్మద్ షఫీ ఉల్లాతో కలిసి ప్రతిభ ఆధారంగా పోస్టింగ్‌లు ఇవ్వాలని నిర్ణయించారు. ఆ మేరకు కొన్ని విభాగాలకు ఉద్యోగులను కేటాయించి మంచి ఫలితాలు సాధించారు. కాని కేఎంసీ ఐటీ విభాగానికి వచ్చే వరకు మాత్రం ఎప్పటి నుంచో పాతుకుపోయిన అవినీతి మూలస్థంభాల జోలికి మాత్రం పోలేదు. ఇంటర్ తర్వాత కంప్యూటర్ కోర్సులో పీజీడీసీఏ పత్రాలు కలిగిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులనే కొనసాగిస్తున్నారు.

ఐటీ విభాగంపై దాటవేత ధోరణి

వాస్తవానికి ఖమ్మం నగర పాలక సంస్థ ఆధునికీకరణ జరిగింది. ఆ మేరకు సాంకేతిక అంశాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. పారిశుధ్య వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్‌లు వాడుతున్నారు. రోజు కార్మికులపై నిఘా పెంచారు. కాని కేఎంసీ ఐటీ విభాగంపై మాత్రం అధికారులు దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వ్యాపించాయి. కేఎంసీలో అన్ని విభాగాలకు బాధ్యత, జవాబుదారి తనం పెంచేందుకు రెగ్యూలర్ ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించారు. కానీ ఐటీ విభాగం ప్రక్షాళన జోలికి మాత్రం అధికారులు వెళ్లటం లేదు.

రెండు నెలలుగా అమలు కాని నిర్ణయం

కేఎంసీ ప్రక్షాళనలో భాగంగా రెండు నెలల క్రితమే ఐటీ విభాగంలో మార్పులు చేర్పులపై అసిస్టెంట్ కమిషనర్ ఆహ్మద్ షఫీ ఉల్లా పూర్తి స్థాయిలో కసరత్తు చేశారు. కానీ అమలులోకి తీసుకరాలేదు. దీంతో రిసెప్షన్ విభాగానికి పరిమితం కావాల్సిన మ్యూటేషన్ పనుల కోసం వచ్చిన వారు ఏకంగా ఐటీ విభాగంలోకి నేరుగా వెళ్తున్నారు. అదే సమయంలో కేఎంసీ ఆర్వో అక్కడే ఉండి పనులు సక్క బెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎన్నో ఏళ్లుగా పాతుకుపోయిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను కొనసాగిస్తూ ఐటీ దిగ్గజాలను మాత్రం వీధుల వెంట ట్యాక్స్ కలెక్షన్‌లకు వాడుకుంటున్నారు.

లోపల అధికారులు..
బయట బంధువుల మీ సేవా కేంద్రాలు

రెవెన్యూ, ఐటీ విభాగాలకు చెందిన అధికారులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కేఎంసీ కార్యాలయంలో కీలకంగా బాధ్యతలు నిర్వహిస్తుండగా వారి సమీప బంధువులు మాత్రం కేఎంసీ కార్యాలయం గేటు సమీపంలో మీ సేవా కేంద్రాలను నిర్వహిస్తున్నారు. తరుచూ ఐటీ విభాగంలోకి వచ్చి కంప్యూటర్ అపరేటర్లును కలిస్తూ ఏజెంట్ వ్యవస్థను నిర్వహిస్తున్నారే ఆరోపణలు ఉన్నాయి. కేఎంసీ అధికారులు ఇప్పటికైనా స్పందించి ఐటి దిగ్గజాలకు బాధ్యతలు అప్పగించి ఖమ్మం నగర పాలక సంస్థకు అంటుతున్న రెవెన్యూతో కుమ్మక్కైన ఐటీ అవినీతి మరకలు తొలగించాలని ప్రజలు, కార్పొరేటర్లు కోరుతున్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

ఖమ్మంరూరల్,ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): నాలుగు దశాబ్దాల క్రింతం వారంతా ఒకే పాఠశాలలో చదువుకున్నారు. అందులో ఇటీవల ఓ స్నేహితుడు గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న నాటిస్నేహితులు ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. కూసుమంచి మండలం, మల్లేపల్లిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1975-80లో వారందరు కలిసి చదువుకున్నారు. అయితే వారిలో రుద్రగానిశంకర్‌రావు ఖమ్మంరూరల్ మండలం, సింహద్రినగర్‌లో ఉంటున్నాడు.ఈ నెల4న శంకర్‌రావు మృతిచెందాడు. ఈవిషయం తెలుసుకున్న తోటిస్నేహితులు దిగ్భ్రాంతికి గురైయ్యా రు. దీంతో చిన్ననాటి స్నేహితులందరు కలిసి శంకర్‌రావు కుటుంబాన్ని ఆదుకోవాలని నిర్ణయించారు. అనుకున్నదే తడవుగా రూ.2లక్షలను సేకరించారు. సోమవారం శంకర్‌రావు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ రుద్రగాని శ్రీదేవి, ఉపేందర్, మల్లారెడ్డి, వీరభద్రం, రమాదేవి, పద్మావతి, జవ్వాజి నారాయణ, రాంమ్మోహన్, శ్రీనివాస్‌రావు, మల్లీశ్వరి పాల్గొన్నారు.



నగదు అందజేస్తున్న స్నేహితులు

చెరువు పూడికతీత పనులు కల్పించాలి

- మంత్రి తుమ్మలకు విన్నవించిన ఉపాధి కూలీలు

రఘునాథపాలెం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో కూలీలకు ఉపాధితో పాటుగా రైతులకు వ్యవసాయ ప్రయోజనం చేకూర్చే చెర్వు పూడికతీత పనులను ఉపాధి హామీ పథకంలో అవకాశం కల్పించాలని రఘునాథపాలెం మండలం వేపకుంట్ల ఉపాధి కూలీలు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు. సోమవారం ఈర్లపూడి పర్యటనకు వెళ్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు దారిలో వేపకుంట్ల చెర్వుకట్టపై ఉపాధి కూలీలు కనిపించారు. వెంటనే కారు ఆపి వారితో మాట్లాడారు. పంట కాల్వల పరిశుభ్రం పనులకు వెళ్తున్నామని, పని ఎక్కువ రోజులు దొరకటం లేదని చెప్పారు. చెర్వుల పూడికతీత కార్యక్రమంలో రైతులకు చెర్వు మట్టి అందుతుందని కూలీలకు ఉపాధి కలుగుతుందన్నారు. ఉపాధి కూలీల్లో మాజీ సర్పంచి రేమళ్ల రమేశ్, చావగాని రామారావు, బాణోత్ వెంకన్న, గునగంటి రామారావు ఉన్నారు.

గొడవర్తి గౌరమ్మకు మంత్రి తుమ్మల నివాళి

ఖమ్మంరూరల్: ఖమ్మానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త గొడవర్తి శ్రీనివాస్‌రావు, నాగేశ్వరరావు మాతృమూర్తి గొడవర్తి గౌరమ్మ ఇటీవల మృతిచెందింది. ఆమె దశదిన ఖర్మను రూరల్ మండలం, పోన్నేకల్లులో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. గౌరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయలనాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళదుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మంత్రి తుమ్మల

డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఖమ్మంచర్చికాంపౌండ్, ఏప్రిల్14 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్లలో టీఎన్‌జీవో హౌజింగ్ సొసైటీ కొనుగోలు చేసిన భూమిలో కొంత భాగాన్ని కొందరు నకిలీ పహణీ సృష్టించి డబుల్ రిజిస్ట్రేషన్ చేసినవారు, చేయించుకున్నవారిపై చర్యలు తీసుకోవాలని స్మాల్ ఎంటిటైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్(సేవా) అధ్యక్ష, కార్యదర్శులు కొనిదెన మురళి, బి.లక్ష్మారెడి డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హౌజింగ్ సొసైటీ కొనుగోలుచేసిన భూమిలో కొంతఆక్రమణకు గురైందన్నారు. టీఎన్‌జీవో హౌజింగ్ సొసైటీలో 1987లో భూములు కొనుగోలు చేసి ప్లాట్లును విభజించి ఉద్యోగులకు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. డబుల్ రిజిస్ట్రేషన్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

ఖమ్మంఖానాపురంహవేలి, ఏప్రిల్14 (ఆంధ్రజ్యోతి): నగరంలోని అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఓ అనాథ మృతదేహానికి అంత్యక్రిలు నిర్వహించారు. ఇటీవల ఖమ్మం రైల్వే పోలీస్ పరిధిలో దమసలాపురం గేటు, ఖమ్మం రైల్వే స్టేషన్ మధ్యలో గుర్తు తెలియని ఓ వ్యక్తి(35) మృతి చెందాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. ఇప్పటి వరకు ఎవరు రానందున అన్నం ఫౌండేషన్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బల్లేపల్లి వైకుంఠదామంలో అంత్యక్రిలు నిర్వహించారు.

వనజీవి కుటుంబానికి
నామా, పువ్వాడ పరామర్శ




రామయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పువ్వాడ, పరామర్శిస్తున్న నామ

ఖమ్మంరూరల్,ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పద్మశ్రీ వనజీవి రామయ్య (79) గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే.. ఈ నేపథ్యంలో ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం రామయ్య ఇంటికి వెళ్లి రామయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యండపల్లి వరప్రసాద్, పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

భూ భారతి ప్రారంభోత్సవంలో పాల్గొన్న శ్రీజ

ఖమ్మంకలెక్టరేట్, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): భూభారతి పోర్టల్ ప్రారంభ వేడుకలకు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ శ్రీజ పాల్గొన్నారు. ఈ చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత రెవెన్యూ అధికారులపైనే ఉందన్నారు. రెవెన్యూ అధికారులను ప్రజలకు చేరువ చేయాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలిపారు. కలెక్టర్లు ప్రతీ మండలంలో పర్యటించాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారులు కేశవ రావు, షబ్బీర్ అలీ, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయ లక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, ఆరికె పూడి గాంధీ ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు అదనపు కలెక్టర్లు ఆర్డీవోలు, తహసీల్దార్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌యువ వికాసం దరఖాస్తులు మున్సిపల్ కార్యాలయంలో అందించాలి

ఖమ్మంరూరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులను మునిసిపల్ కార్యాలయంలో అందజేయాలని కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అయితే ఇప్పటివరకు మొత్తం 2984 మంది పథకానికి దరఖాస్తు చేసుకోగా 1993 మంది అందజేశారన్నారు. వారు కూడా రెండు రోజుల్లో దరఖాస్తులను అందించాలని సూచించారు.

నేలకొండపల్లి తహసీల్దార్‌గా వెంకటేశ్వర్లు



నేలకొండపల్లి, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి):నేలకొండపల్లి తహసీల్దార్‌గా ఓరుగంటి వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు తహసీల్దార్‌గా ఉన్న జాదవ్ మాణిక్యాన్ని ఆకస్మికంగా బదిలీ చేస్తూ ఖమ్మంకలెక్టరేట్‌లో రిపోర్టు చేయాలని శుక్రవారం రాత్రి ఆదేశాలు జారీ చేశారు. రామచంద్రాపురం వద్ద పైనంపల్లి ఏటిలో నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారంటూ వస్తున్న ఆరోపణలను పట్టించుకోకుండా ఉదాశీనంగా వ్యవహరించటం వల్లనే బదిలీ జరిగిందనే చర్చ జరుగుతున్నది.

తెలంగాణలో భవిష్యత్ బీజేపీదే

బీజేపీ నాయకుడు పొంగులేటి

తిరుమలాయపాలెం, ఏప్రిల్14 (ఆంధ్రజ్యోతి): రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రలో బీజేపీ బలమైన శక్తిగా అవతరిస్తుందని బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కాకరవాయిలో బీజేపీ జెండా దిమ్మె ఆవిష్కరించారు. అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తిగా మోదీ మరింత మ మరింత ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలు అన్నివర్గాల వారికి ఎంతో ఉపయోగంగా ఉంటున్నాయని,దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు వరగబెట్టిందేమిలేదన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు టి.నరేందర్‌రావు, పాలేరు ఇన్‌చార్జి నున్నా రవికుమార్, మండల అధ్యక్షుడు ప్రసాద్, నల్లగట్టు శ్రీనివాస్, ఉపేందర్, మహేష్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుధాకర్ రెడ్డి

ప్రియుడిని హత్యచేసిన ప్రియురాలి అరెస్టు

ఖమ్మంక్రైం,ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): నగరంలో నేతాజీనగర్‌లో నివాసం ఉంటున్న మడికంటి లావణ్య, కొసన రవిప్రసాద్ సహజీవనం చేస్తూ నగరంలో నివాసం ఉంటున్నారు. వీరికి ఇటీవల గొడవలు కావడంతో ఏప్రిల్ 6న రవిప్రసాద్‌ను లావణ్య బనియన్ మెడకు వేసి హత్యచేసిన విషయం తెలిసిందే.. ఈనేపథ్యంలో లావణ్యను అరెస్టుచేసిన పోలీసులు విచారణ జరిపారు. ఆమెను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్టు ఖానాపురం హవేలి సీఐ భానుప్రకాష్ తెలిపారు.

రెజోనెన్స్‌లో విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే

ఖమ్మంఖానాపురంహవేలి, ఏప్రిల్14 (ఆంధ్రజ్యోతి): నగరంలోని రెజోనెన్స్ పాఠశాలలో సోమవారం యుకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మైక్రో బయాలజీ ప్రొఫెసర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రాజేశ్వరరావు, పాఠశాల డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, కె శ్రీధర్‌రావు, నీలిమ హాజరయ్యారు. జ్యోతిప్రజ్వల చేసి మాట్లాడారు. విద్యార్థుల పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.







గంగారంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న బెటాలియన్ అధికారులు

అయ్యప్పస్వామి జన్మదిన ఉత్సవాలు



పూజలు చేస్తున్న భక్తులు

సత్తుపల్లిరూరల్, ఏప్రిల్14 (ఆంధ్రజ్యోతి): పట్టణ శివారులోని శ్రీ హరి హరాత్మజ అయ్యప్ప స్వామివారి దేవాలయంలో ఈనెల 10వ తేదీ నుంచి నిర్వహిస్తున్న అయ్యప్పస్వామి జన్మదిన ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. సోమవారం ఏకశిలపదునెట్టాంబడి మహా పడిపూజను ఆలయ ప్రధాన అర్చకులు వెంకట సురేష్ ఆచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించగా శ్రీ ద్రోణంరాజు మల్లిఖార్జునశర్మ గురుస్వామిచే భజన కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా సుమారు 2వేల మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా దేవాలయ నిర్మాణ స్థలం భూమిపూజ జరిగిన శుభదినం సందర్భంగా విష్యాదర్శనం కార్యక్రమం నిర్వహించగా, అయ్యప్ప స్వామికి ప్రీతికరమైన పంచామృతాభిషేకం, పూజలు చేశారు.

ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి

» రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్



ధాన్యాన్ని పరిశీలిస్తున్న దొండపాటి రమేష్, నాయకులు

కొణిజర్ల, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): అకాలవర్షంతో తడిసిన మొక్కజొన్న, ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం కొణిజర్లలో రైతుసంఘం ఆధ్వర్యంలో తడిసిన మొక్కజొన్న, ధాన్యం పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తండు సోమయ్య, తోటపల్లి సీతరాములు, కొమ్మినేని వెంకయ్య, అడపా వెంకటేశ్వర్లు, తుప్పతి వెంకటేశ్వర్లు, అడపా కృష్ణయ్య, రాయల జానకిరామయ్య తదితరులున్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏసీపీ రెహ్మాన్

వైరా, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ వారోత్సవాలను సోమవారం వైరా ఏసీపీ ఎంఏ. రెహ్మాన్ ప్రారంభించారు. వైరా అగ్నిమాపక అధికారి అమరనేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను ఏసీపీ రెహ్మాన్ ఆవిష్కరించారు. ఈ వారోత్సవాల్లో అగ్నిప్రమాదాలకు సంబంధించి అవగాహన కల్పిస్తామని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్ వీరభద్రం, సిబ్బంది పి.సురేష్‌కుమార్, ఏ.నరేష్, కె.వీరభద్రం, ఎన్.గోపాలరావు, ఎన్.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న ముస్లిం నాయకులు

కల్లూరు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ సవరణ చట్టం 2025ను తక్షణం ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కల్లూరులో సోమవారం ముస్లింలు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జామే మసీదులో వక్ఫ్ సవరణ చట్టం రద్దు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మసీదు నుంచి ముస్లింలు ప్రదర్శనగా బయలుదేరి స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ తమ పట్ల వైహిస్తున్న వైఖరికి ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ముస్లింల నిరసన ప్రదర్శనకు పలు పార్టీల నాయకులు సంఘీభావంగా మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అలీ, జామాతే ఇస్లాం హింద్ కమిటీ నాయకుడు యస్‌కె. ముజాహిద్, యస్‌కె. కమ్లి, సయ్యద్ ఇషాక్, మహమ్మద్ బాబా, సయ్యద్ రవూఫ్, యస్‌కె. ఇమామ్, యస్‌కె. ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ కార్యక్రమాలపై ప్రచారం



పెగళ్లపాడులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఎర్రుపాలెం, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెగళ్లపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు ప్రదర్శిస్తూ సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏఐసీసీ ఆదేశాలతో ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలను గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి



వైరాలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



కారేపల్లిలో ...



సత్తుపల్లిలో...

భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పట్టణాల్లో, గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. వైరాలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, కారేపల్లిలో మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారతదేశ సమగ్ర సామాజిక స్వరూపాన్ని అర్థం చేసుకొని రాజ్యాంగ రచన చేసి భావిభారత తరాలకు దిశానిర్ధేశం చూపిన దార్శనీకుడని కొనియాడారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పలువురు నాయకులు, పలు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



ఏన్కూర్‌లో....



కొణిజర్లలో...



బోనకల్‌లో...



ముదిగొండలో...



కల్లూరులో...



ఎర్రుపాలెంలో....



మధిరటౌన్‌లో...



పెనుబల్లిలో...



తల్లాడలో....

రైతుల ఆశలు నిజం చేసేందుకే భూభారతి చట్టం

» ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

కారేపల్లి, ఏప్రిల్(ఆంధ్రజ్యోతి): రైతుల ఆశలను నిజం చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని వైరా ఎమ్మెల్యే మాలోత్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

రాందాస్‌నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రొట్టమాకురేవు రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ధరణి పోర్టల్ ద్వారా భూములను కొల్లగొట్టి, రైతులను నట్టేటముంచిందన్నారు. అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు మేలు జరిగేలా భూభారతి చట్టం పకడ్బందీగా అమలు జరుగుతందన్నారు. ఏడీఏ తుమ్మలపల్లి కరుశ్రీ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ నాయకురాలు పగడాల మం జుల, మండల పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, బాణోత్ రాం మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, అడ్డగోడ అయిలయ్య పాల్గొన్నారు.

మండల పరిధిలోని పేరుపల్లి గ్రామంలో జరుగుతున్న గురువమ్మతల్లి జాతరను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సందర్శించారు. సోమవారం జరిగిన అమ్మవారి కల్యాణ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట సీఐ తిరుపతిరెడ్డి, ఎస్‌ఐ రాజారాం, ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, మల్లెల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మహానుభావులను మరువలేం

» తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి



మాట్లాడుతున్న ఏలూరి శ్రీనివాసరావు

బోనకల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన మహానుభావులను మరువలేమని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని రాపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ విగ్రహాలను ప్రొఫెసర్ నంద్రు గోపి, ఎస్‌ఐ మధుబాబు, ఏనుగు గాంధీలతో కలిసి సోమవారం రాత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల కోసం నిస్వార్థంగా సేవలందించిన వారిని ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని తెలిపారు. నేటి యువత వారిని స్ఫూర్తిగా తీసుకొని క్రమశిక్షణ, దేశభక్తి భావంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తోట రామాంజనేయులు, యంగల ఆనందరావు, ఇటికాల రామకృష్ణ, నలమల నాగేశ్వరరావు, సీతారామకృష్ణ, శివకృష్ణ, చలపతిరావు పాల్గొన్నారు.

ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుంది

ఏఎంసీ ఛైర్మన్ నీరజదేవి



రైతులతో మాట్లాడుతున్న నాయకులు

కల్లూరు, ఏప్రిల్14 (ఆంధ్రజ్యోతి): రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఏఎంసీ ఛైర్మన్ నీరజదేవి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పుల్లయ్యబంజర ఐకేపీ ధాన్యం కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడి కేంద్రాల్లో రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏఎంసీ ఛైర్మన్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో తరలించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి కూడా కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా జరిగేలా జిల్లా అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నారని చెప్పారు. ధాన్యం కొనుగోలులో రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావొద్దన్నారు. కేంద్రాలకు అవసరమైన గన్నీ సంచులతో పాటు లారీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరగుతుందని తెలిపారు. రైస్ మిల్లుల యాజమానులతో కూడా అధికారులు సంప్రదింపులు జరుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పసుమర్తి చందర్‌రావు, నాయకులు పెద్దబోయిన శ్రీనువాసరావు, పాపబత్తిని నగేష్, బాగం ప్రభకార చౌదరి తదిరులు పాల్గొన్నారు.

ధాన్యం కాంటాలు వేయాలని నిరసన

ముదిగొండ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కాంటాలు వేసి మిల్లులకు తరలించాలని డిమాండ్ రైతులు సోమవారం ముదిగొండ మండలం గోకినపల్లి వద్ద ఖమ్మం-కోదాడ రహదారిపై ఆందోళన చేశారు. కొనుగోలు కేంద్రం ప్రారంభమై మూడురోజులైనప్పటికీ కాంటాలు వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆదివారం రాత్రి వచ్చిన అకాల వర్షానికి ధాన్యం తడిసిపోయిందని రైతులు వాపోయారు. తడిసిన ధాన్యాన్ని రోడ్డుపై పోసి నిరసన వ్యక్తం ,చేశారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల ఆందోళనతో రాకపోకలు నిల్చిపోయాయి. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



రోడ్డుపై ఆందోళన చేస్తున్న రైతులు

ఆర్థికసాయం అందజేత



విద్యార్థి వంశీ తల్లికి ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

పెనుబల్లి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ఇటీవల వీఎంబంజర్‌లో రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందిన సడియం వంశీ కుటుంబానికి పెనుబల్లి అంబేద్కర్ యూత్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో సోమవారం రూ.19వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంశీ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో పానెం నాగేశ్వరరావు, కొండా, అంజీ, మద్దెల బాలకృష్ణ, వేల్పుల సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం...అపార నష్టం

వైరా, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): వైరా మండలంలో ఆదివారం రాత్రి అకాలంగా వచ్చిన భారీ ఈదురుగాలులు, వర్షానికి అన్నదాతలు ఆగమాగమయ్యారు. గరికపాడు గ్రామంలో భారీ గాలిదుమారానికి ఒక రేకుల షెడ్ వంద అడుగుల ఎత్తులోకి లేచి ఆర్అండ్‌బీ రోడ్డు దాటుకుంటూ వందఅడుగుల దూరంలో మరొకరి ఇంటి ముందు పడిపోయింది. ఆ సమయంలో ఆఇంటి ముందు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిపోయింది. వైరా, తాటిపూడి గ్రామాల్లో పిడుగులు పడినప్పటికీ ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. భారీ వృక్షాలు, కరెంట్ స్తంభాలు నేలకొరిగాయి. రోడ్లు, కల్లాల్లో ఆరబోసిన వరి ధాన్యం రాశుల అడుగుభాగంలో నీరు చేరింది. రైతులు వాటిని ఆరదీసేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. రెబ్బవరం, తాటిపూడి, ఖానాపురం, నారపనేనిపల్లి, కొండకొడిమ, గొల్లపూడి, అష్టగుర్తి, గొల్లెనపాడు గ్రామాల్లో ఉన్న మామిడితోటల్లోని కాయలు నేలరాలాయి. దాంతో మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ అకాల వర్షం రైతులను ఆగమాగం చేసింది. గన్నవరం గ్రామానికి చెందిన మేడే నాగేశ్వరరావు 30ఎకరాలు కౌలుకు తీసుకొని ఇప్పటివరకు రూ.20లక్షలు ఖర్చుపెట్టాడు. ఈ అకాల వర్షంతో రూ.15లక్షలకుపైగా నష్టం వాటిల్లిందని రైతు వాపోయారు.

తల్లాడలో....

తల్లాడ: తల్లాడ మండలంలో ఆదివారం రాత్రి గాలి వాన బీభత్సం సృష్టించింది. మండలంలోని కుర్నవల్లిలో సొసైటీ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న రూ. 57 లక్షల విలువైన రైస్ మిల్లు షెడ్డు కూప్ప కూలింది. కొనుగోలు కేంద్రాలో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయ్యాయి. మామిడి నెల రాలింది. రైతులకు అపార నష్టం వాటిల్లటంతో కంట తడిపెట్టారు.



ముదిగొండలో పట్టాలపై నిలిచిన వర్షపునీటిని తొలగిస్తున్న రైతులు



కూలి పోయిన కుర్నవల్లి సొసైటీ రైస్‌మిల్లు షెడ్డు



ఖానాపురంలో విరిగిపడిపోయిన కరెంట్ స్తంభాలు



గరికపాడులో పడిపోయిన రేకుల షెడ్